
పోలీసుల దాడిలో లభించిన గుట్కా ముడి సరుకు(ఫైల్)

గుప్పుమంటున్న గుట్కా

- బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లోని పలు కిరాణా దుకాణాలు, పాన్ షాప్‌లలో బహిరంగ విక్రయాలు
- చర్యలు తీసుకోవడంలో అధికారుల మెతక వైఖరి

బంట్వారం, జూలై 13 : మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా కిరాణా దుకాణాలు, పాన్ షాప్‌లలాంటి వాటిలో నిషేధిత గుట్కా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గతంలో గుట్కా అమ్మేందుకు జంకేవారంతా నేడు బాహాటంగానే విక్రయిస్తున్నారు. దీన్నిబట్టే అధికారుల అండదండలు ఎలా ఉన్నాయనేది అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా బంట్వారం, రొంపల్లి, తొరుమామిడి కాగా.. కోట్‌పల్లిలో పలు దుకాణాల్లో జోరుగానే ఈ విక్రయాలు జరుగుతున్నాయి. ఇందుకు ప్రధానంగా ఈ గ్రామాలన్నీ కర్ణాటకకు సమీపంలో ఉండడం.. కర్ణాటకలో గుట్కా విక్రయాలపై ఎలాంటి నిర్బంధం, నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి ఇక్కడికి తెచ్చి అమ్ముతున్నారు. ఇదేకాక స్థానికంగా గుట్కాను తయారు చేస్తూ వివిధ మండలాలు, గ్రామాలకు తరలిస్తూ కొందరు అక్రమార్కులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇందుకు తాజా సంఘటన గత మంగళవారం కోట్‌పల్లి మండలంలోని ఓగ్లాపూర్ గ్రామ సరిహద్దులో కోళ్ల ఫారం షెడ్‌లో గుట్కా తయారీ స్థావరంపై పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇదే ముఠా వివిధ మండలాల్లో సరఫరా చేస్తున్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటివారికి స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడి.. ఇలాంటిని కొనసాగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కానిస్టేబుళ్లు పట్టుకున్న గుట్కాను చూపిస్తున్న పెద్దేముల్ ఎస్ఐ గిరి

గుట్కా పట్టివేత

- రూ.61,530 విలువ చేసే 26,855 గుట్కా పాకెట్లు స్వాధీనం
- నిందితుడిపై కేసు నమోదు

పెద్దేముల్, జూలై 13 : గుట్టుచప్పుడు కాకుండా ఓ ప్యాసింజర్ ఆటోలో తరలిస్తున్న గుట్కా పాకెట్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని పోలీసుస్టేషన్‌కు తరలించి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. పెద్దేముల్ మండల పరిధిలోని సిద్దన్నమదుగుతండా గ్రామ సమీపంలో పెద్దేముల్ కానిస్టేబుళ్లు మున్నయ్య, యు.రవికుమార్ బ్లూ కోల్ట్‌లో భాగంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో తట్టేపల్లి నుంచి తాండూరు వైపునకు ఓ ప్యాసింజర్ ఆటో వెళుతుండగా.. అందులో కొన్ని సంచులు పోలీసులకు కనబడ్డాయి. అనుమానం వచ్చిన పోలీసులు ఆటోను ఆపి తనిఖీ చేయగా రూ.61,530 విలువ చేసే 26,855 గుట్కా పాకెట్లు లభ్యమయ్యాయి. వెంటనే పోలీసులు ఆటోను, నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఇదిలా ఉండగా.. వికారాబాద్ జిల్లా యాలాల మండలం రాస్నం గ్రామానికి చెందిన అబ్దుల్ కరీం ఈ గుట్కా ప్యాకెట్లను కర్ణాటక రాష్ట్రం కుంచారం నుంచి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు నిర్ధారించుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గుట్కాలను పట్టుకోవడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు మున్నయ్య, రవికుమార్‌లను ఎస్ఐ అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేశ్ ఉన్నారు.

వికారాబాద్‌లో భగవద్గీత పారాయణం

వికారాబాద్, జూలై 13 : హిందూ ధర్మ పరిరక్షణార్థం గీతా ప్రచార విస్తృతికై వికారాబాద్ గీతా వాహిని బృందం ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాలుగా ఆషాఢ మాసంలో జరుపుతున్న భగవద్గీత పారాయణంలో భాగంగా శనివారం వికారాబాద్‌లోని వివిధ ఆలయాలు, పలు ప్రదేశాల్లో భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లి హనుమాన్ మందిర్ ఆలయంలో నిర్వహించిన భగవద్గీత పారాయణంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల పాల్గొన్నారు. కార్యక్రమంలో గీతా వాహిని అధ్యక్షురాలు, 24వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి, కౌన్సిలర్లు స్వాతి, మంజుల, అనంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, ఎన్నెపల్లి గ్రామ పెద్దలు, గీతా వాహిని బృందం సభ్యులు పాల్గొన్నారు.

భగవద్గీత పారాయణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తదితరులు

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

పెద్దేముల్, జూలై 13 : మంబాపూర్ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్థానిక మెథడిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. శనివారం మిలీనియం మెథడిస్ట్ చర్చి, సికింద్రాబాద్ మెథడిస్ట్ మెన్ చర్చీల సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంబాపూర్ ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి, వివిధ చర్చీల సౌజన్యంతో స్థానిక మెథడిస్ట్ చర్చి ప్రతినిధులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరుపేద ప్రజలకు వైద్య పరీక్షలు చేయించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణారెడ్డి, పాస్టర్లు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రకాశం పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ 65 ఏండ్లకు పెంచాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 13: తెలంగాణ ఆల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టీఏయూటీఏ) ప్రతినిధులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు వినతిపత్రం అందజేశారు. యూజీసీ గైడ్‌లైన్స్ ప్రకారం, పదవీ విరమణ వయస్సును 65 ఏండ్ల వరకు పెంచాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. అదే విధంగా యూనివర్సిటీల్లోని పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించి, యూనివర్సిటీలను బలోపేతం చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సరస్వతమ్మ, మంగు, వనజ, సైదానాయక్, మాధవి కుమారి, ప్రశాంతి పాల్గొన్నారు.

జగదాంబిక అమ్మవారికి నేడు మూడో బోనం

మెహిదీపట్నం, జూలై 13 : చారిత్రాత్మక గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢ మాసం బోనాలలో భాగంగా ఆదివారం మూడో బోనం పూజ జరగనున్నది. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నది. మూడో బోనం సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తొట్టెల ఊరేగింపులు వస్తాయి. వీటిలో పురానాపూల్ నుంచి సంఘ సేవకులు ఎంపీ భీష్మ నిర్వహించే తొట్టెల ఊరేగింపు ప్రత్యేకంగా ఉంటుంది. ఇదిలా ఉండగా, ఆదివారం భక్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్నీ ప్రభుత్వ శాఖల అధికారులు శనివారం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయం వద్ద పుష్పాలంకరణను బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్ కుమార్ శనివారం పర్యవేక్షించారు. నీటి సమస్యలు లేకుండా ఉండటానికి ట్యాంకుల సంఖ్యను పెంచారు. ఈ పనులను జల మండలి డీటీపీ వినోద్ భార్గవ్ మేనేజర్ సాజిద్ అలీతో కలిసి పరిశీలించారు. భద్రతా లోపాలు లేకుండా ఉండటానికి భారీ బందోబస్తుకు దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ పర్యవేక్షణలో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ చర్యలు చేపట్టారు.

అంజుమ్ జహాన్ కుటుంబసభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కుటుంబ సంక్షేమ నిధి.. ఉపాధ్యాయ సమాజానికి స్ఫూర్తిదాయకం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జూలై 13 : టీఎస్‌యూటీఎఫ్ ఏర్పాటు చేసిన కుటుంబ సంక్షేమ నిధి ఉపాధ్యాయ సమాజానికి స్ఫూర్తిదాయకమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పరిగిలో కేజీబీవీ ఉపాధ్యాయురాలు అంజుమ్ జహాన్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంజుమ్ జహాన్ కుటుంబసభ్యులకు ఎఫ్‌డబ్ల్యూఎఫ్ ద్వారా రూ.6లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతిఒక్కరూ తమ తోటివారి సంక్షేమం కోసం ఇలాంటి పథకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే 67వేల మంది ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీలు దిగ్విజయంగా చేపట్టిందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉన్నదని, కోలుకున్న వెంటనే వాటిని విడుదల చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి, వైస్ ఆఫ్ తెలంగాణ టీచర్స్ ప్రధాన సంపాదకుడు మాణిక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు నర్సింహులు, మల్లేశం, కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. పరిగిలో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 9 ఏండ్ల సుదీర్ఘకాలం తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులను వారు కోరుకున్న బదిలీ స్థానానికి పంపించాలన్నారు. లెఫ్ట్ ఓవర్ వెకెన్సీస్‌ను పదోన్నతి ద్వారా భర్తీ చేసి విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాలల్లో వెంటనే స్కావెంజర్‌లను నియమించాలన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వెంకటరత్నం మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు 15 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకుడు రాజశేఖర్‌రెడ్డి, రాములు, వెన్నెల, జిల్లా నాయకులు నరసింహులు, జమున, మొయిన్‌ఖాన్, కృష్ణవేణి, మల్లేశం, మండలాల నాయకులు దశరథం, వెంకటయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

మంచినీటి బోరు మోటర్ ఏర్పాటు

పూడూరు, జూలై 13 : గ్రామస్తులకు తాగునీటి కష్టాలు రాకూడదని మంచి నీటి బోరు మోటర్ ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నీరటి నర్సింహులు తెలిపారు. శనివారం పూడూరు మండలం కంకల్ గ్రామ పంచాయతీ పరిధిలో మండల పరిషత్ నిధులతో మంచినీటి బోరుతో పాటు నూతన మోటర్‌ను బిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి సమస్యలు రాకుండా ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి చూడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పరిగి, జూలై 13 : విద్యుత్ లైన్‌వర్క్స్‌తో ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పరిగిలోని బహార్‌పేట్ హనుమాన్ మందిర్, వాగ్దేవి ఆసుపత్రి ప్రాంతం, వల్లభ్‌నగర్, హైదరాబాద్‌రోడ్డు, రంగాపూర్‌తండాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ ఖాజాఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించాలని సూచించారు.

తాండూరు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో విద్యార్థులను పరామర్శిస్తున్న కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి తదితరులు

విద్యార్థులకు పరామర్శ

పెద్దేముల్, జూలై 13 : మండల పరిధిలోని కందనెల్లితండా ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో సుమారు 18 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డిలను ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి పరిస్థితి తెలుసుకోవాలని ఆదేశించారు.

వారు శనివారం విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు, వారికి అందుతున్న వైద్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులను తహసీల్దార్ కిషన్ కూడా పరామర్శించారు. మొత్తం 18 మంది విద్యార్థుల్లో 17 మంది కోలుకొని ఇంటికి వెళ్లగా.. ప్రస్తుతం 2వ తరగతికి చెందిన స్వాతి ప్రస్తుతం జ్వరం, కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలోనే ఉన్నట్లు సమాచారం. శనివారం ఉదయం ఆసుపత్రిని కందనెల్లి ఏఎన్ఎం స్వప్న సందర్శించి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉందని కోలుకుంటున్నదని స్వప్న తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బందెప్ప, మైఫూజ్ ఉన్నారు.

చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు తీసుకురావాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

అభివాదం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

రవీంద్రభారతి, జూలై 13 : పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని ఆగస్టు 6న చలో పార్లమెంట్ ఉద్యమ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య తెలిపారు. బీసీ సంఘాల కోర్ కమిటీ నాయకుల సమావేశం జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ అధ్యక్షతన శనివారం సమావేశాన్ని నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. ఈ నెల 22 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాలలోనే బీసీ బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాలలో జనాభా ప్రకారం, వాటా ఇచ్చే విధంగా బీసీల బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం, సామాజిక న్యాయం 76 ఏండ్ల తరువాత కూడా అమలు కావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా రాజకీయ రంగంలో బీసీల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని, దీంతో బీసీలకు ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుందన్నారు. బీసీలకు కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్‌లను బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుంచి 56 శాతానికి పెంచాలని కోరారు. ప్రతి సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీసీలకు రెండు లక్షల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బీసీ యాక్ట్‌ను తీసుకురావాలని కోరారు. ఆందోళన కార్యక్రమానికి కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, డీఎంకే, అన్నా డీఎంకే, జనతాదళ్ తదితర పార్టీలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టి పార్లమెంట్ ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

తల్లిలాంటి పార్టీని వీడుతారా..?

శంషాబాద్ రూరల్, జూలై 13 : కన్నతల్లి లాంటి పార్టీని విడిచి, అధినేత కేసీఆర్‌నే మోసం చేస్తారా?, అధికార దాహంతో పార్టీలు మారుతున్న నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో పాటు పలువురు నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. ఉద్యమ పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో నిబద్ధతతో పోరాడి తెలంగాణ సాధించిన కేసీఆర్‌కు అండగా నిలబడాల్సింది పోయి ఇతర పార్టీల్లో చేరడం సబబు కాదని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టించిన బీఆర్ఎస్‌ను వీడటం వారి విజ్ఞతను తెలియజేస్తుందని అన్నారు. సాధించిన రాష్ట్రాన్ని ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణలో పదేండ్ల పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారని వివరించారు. అమలుకు వీలుకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీలో ఎమ్మెల్యే చేరడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఇతర పార్టీల్లో చేరే ప్రజాప్రతినిధులు దమ్ముంటే రాజీనామా చేసి వెళ్లాలని సవాల్ విసిరారు. విలువలు లేని విధానాలతో ముందుకు సాగితే ప్రజలు గమనిస్తారని, సమయం వచ్చినప్పుడు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉంటారని వారు పేర్కొన్నారు. తమకు రాజకీయంగా జన్మనిచ్చిన బీఆర్ఎస్‌లోనే కొనసాగుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అండగా ఉంటామని ఆమె పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST
I, Mangali Venkataiah, S/o. Mangali Laxmaiah, R/o. Qtr. No.18, RBVRR Telangana Police Academy, Himayathsagar (V), Gandipet (M), R.R.Dist., T.S. I have lost my Original Sale Deed Document bearing no. 3732/2022, Dt: 12/04/2022, While I was Shifting House from Himayathsagar to Aziz Nagar X Roads. If found, please Contact:
8179727199

TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గ్రామాభివృద్ధిలో భాగంగా తట్టేపల్లి గ్రామానికి తన వంతుగా మూడు పెద్ద ఎల్ఈడీ లైట్లను శనివారం గ్రామపెద్దలకు అందిస్తున్న గ్రామ యువ నాయకుడు నర్సింహులు
– పెద్దేముల్, జూలై 13

తేనెటీగల పెంపకంతో అనేక లాభాలు

తేనెటీగల పెంపకం శిక్షణ ముగింపు కార్యక్రమంలో నీరజా ప్రభాకర్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, జూలై 13 : తేనెటీగల పెంపకం మనతోపాటు ప్రకృతి పర్యావరణానికి తోడ్పాటునందిస్తుందని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.నీరజా ప్రభాకర్ అన్నారు. రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన తేనెటీగల పెంపకం ముగింపు సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తేనెటీగల పెంపకం ప్రస్తుత గడ్డు పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. ప్రధానంగా రైతులు, యువత ముందుకు రావాలన్నారు. గతంలో చిట్టడవుల్లో సైతం చిన్న తేనెలు సహజంగా పెట్టేవని, చాలా నాణ్యతతో పాటు మన పంటలపై వాటి ప్రభావ ముండేదన్నారు. ఇప్పుడు అంతరించి పోయాయని, ప్రకృతి మనుగడకే ప్రమాదకరమైన ప్రస్తుత పరిస్థితుల్లో తేనెటీగల పెంపకం అత్యవసరం, నాణ్యత గల తేనెకు అధిక డిమాండ్ ఉందన్నారు. తేనెటీగల పెంపకం ఆవశ్యకత, శాస్త్రీయ పద్ధతులు, పెంపకం, లాభాలు, తదితర అంశాలపై నిపుణులు పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఈ నెల 8న ప్రారంభమై వారం రోజులపాటు జరిగింది. ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి అనితా కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, తదితర జిల్లాల రైతులున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

PUBLIC NOTICE

The general public is hereby put to notice that my clients (1) Boshetti Ritika Sagar, D/o. Boshetti Santhosh, Age: 8 years, Occ: Student, (2) Boshetti Mallikarjun Sagar, S/o. Boshetti Santhosh, Age: 1 year, Occ: Nil, both represented by their natural Mother/Guardian, Smt. Boshetti Renuka, W/o. Boshetti Santhosh, Age: 36 years, Occ: Teacher, R/o. H.No. 4-8-19, Veerabhadra Nagar Colony, Hayath Nagar, Ranga Reddy District, had filed a suit in **OS No. 212 of 2024** on the file of **Hon'ble I Addl. Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar** against the **respondents/defendants** i.e., (1) Sri Boshetti Santhosh, S/o. Boshetti Balaram, Aged about 40 years, Occ: Business, (2) Sri Boshetti Balaram, S/o. Boshetti Shankaraiah, Age: 72 years, Occ: Civil Contractor, (3) Smt. Boshetti Mangamma, W/o. Boshetti Balaram, Age: 66 years, Occ: Housewife, (4) Boshetti Sridhar, S/o. Boshetti Balaram, Age: 37 years, Occ: Software Employee, All R/o. H.No. 4-8-19, Veerabhadra Nagar Colony, Hayath Nagar, Ranga Reddy District, (5) Smt. Maddam Swapna, W/o. Late Dasaratharam, D/o. Boshetti Balaram, Aged about 43 years and (6) Smt. M.Saritha, W/o. M.Krishna Mohan, D/o. Boshetti Balaram, Aged about 39 years, Nos. 5 & 6 R/o. H.No. 17-1-382/P-88, Press Colony, Champapet, Saroornagar Mandal, Ranga Reddy District, seeking the relief of Partition and separate possession in respect of the below described properties as the suit schedule property.

My client has also filed an **IA.No. 188 of 2024** seeking the relief of Interim injunction **restraining the above defendants from alienating the below described suit schedule properties.** The notices and summons in the above matter **had been served on the respondents/defendants** and having knowledge of the pendency of the suit and claim of my client over the suit schedule properties, the above respondents/defendants are making efforts to alienate the properties.

In the circumstances stated above, the General Public are hereby cautioned not to enter in any kind of sale transaction in respect of the below mentioned properties with the above named **respondents/defendants** and anybody transacting so, in spite of this Public Notice shall be doing so at his own risk, costs and peril.

SCHEDULE A PROPERTY

All that land marked Plot No. 122, admeasuring 333 Sq.yards or 228.04 Sq. meters, forming part of S.No. 129, 244 to 249, situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Taluk, Ranga Reddy District and bounded by: North: Plot No. 94, South: 30 feet wide Road, East: Plot No. 121, West: 30 feet wide Road.

SCHEDULE B PROPERTY

All that part and parcel of the land admeasuring 189 Sq.yards or 158.02 Sq. meters, forming part of Plot No. 2 in Sy.No. 645/1, situated at Amberpet Kalan Village, Hayath Nagar Mandal, under Pedda Amberpet Gram Panchayath, Ranga Reddy District and bounded by: North: 20 feet wide Road, South: 200 feet wide Road, East: Part of Plot No. 2, West: Plot No. 1.

SCHEDULE C PROPERTY

All that piece and parcel of the land bearing Plot No. 3 in Sy.No. 645/1, admeasuring 378 Sq.yards or 316.04 Sq.meters, situated at Amberpet KalanVillage, Hayath Nagar Revenue Mandal, under Pedda Amberpet Gram Panchayath, Ranga Reddy District and bounded by: North: 20 feet wide Road, South: Road, East: 25 feet wide Road, West: Plot No. 2.

SCHEDULE D PROPERTY

All that part and parcel of the land bearing pan of Plot No. 2, admeasuring 189 Sq.yards or 158 02 Sq.meters, forming part of Plot No. 2 in Sy No. 645/1, situated at Amberpet Kalan Village, Hayath Nagar Mandal, under Pedda Amberpet Gram Panchayath, Ranga Reddy District and bounded by: North: 20 feet wide Road, South: 200 feet Road, East: Plot No. 3, West: Part of Plot No. 2.

SCHEDULE E PROPERTY

All that piece and parcel of open land bearing Plot No. 5, admeasuring 60 Sq.yards or 50.16 Sq.meters, in Sy.No. 207, situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Revenue Mandal, Ranga Reddy District, under Ward No. 4, Block No. 8 of L.B. Nagar Municipality and bounded by: North: Plot No. 6 (27 Feet), South: Plot No. 4 (27 Feet), East: Plot No. 18 (20 Feet), West: Kuntloor Village (20 Feet).

MATTAPALLY SRINIVAS, Advocate
COUNSEL FOR PLAINTIFF
H.No. 2-3-930, Road No. 2, Arunodaya Nagar Colony, Nagole, Hyderabad-068, **Cell: 9848804811.**